# కన్న కొడుకులు విడిపోతుంటే ఓ అమ్మ ఆవేదన

నన్ను పంచుకోకండి,

నన్ను ముక్కలు చెక్కలు గా చేయకండి

నన్ను పేక ముక్కలుగా మార్చి ఆడుకోకండి

నాకు అమ్మ గా రూపు ఇచ్చిందే మీరు, అలాగని నాస్వరూపాన్ని మార్చకండి

విభజించి అందరూ ఉన్న ఒంటరి దాన్ని చేయ్యకండి

అందలమెక్కగల ఈ అమ్మ పిల్లలుగా విలువను పెంచండి

అందరూ ఉండి అమ్మ విలువలను దించకండి

కలసుండి కమ్మని ప్రేమను పంచండి

సాటి మనిషిని మనోవ్యధ తో కాల్చకండి

గాయ పడుతున్న నను మాయం చేయ్యకండి

చేతనైతే మీరు చేసిన గాయాన్ని మాయం చేయ్యండి

కాలం గాయం చేస్తుంటే, మనిషి గా సాయం చేయ్యండి

మన పిల్లల కలల సౌధాలను కూల్చకండి
మన పిల్లల జీవితాలని/మనసులని 'డైనమైట్' లా పేల్చకండి
అన్నదమ్ములని దాయాదులుగా మార్చకండి
మీరు చేస్తున్న అన్యాయం గురించి కాదు, నా బాధ
ఆలోచించండి, మన పిల్లల రెపటి రంగుల కలల గాధ
అలాగే గుర్తుంచుకోండి, రేపు మీకూ నా వయసొస్తుందని

మీ మహర్షి (కలం పేరు)
ప్రకాశ మూర్తి గుడిపాల, చిత్తూరు